# వాస్తవం

శనివారం 30.05.2026

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



**జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం**

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


## జన నేత

### తెలంగాణ మంత్రివర్యులు, పెద్దలు

# దుద్దిళ్ల శ్రీధర్ బాబుగారికి

# జన్మదిన శుభాకాంక్షలు



"మీ నాయకత్వం ప్రజలకు
కొండంత అండ
మీ సేవలు సమాజానికి
స్ఫూర్తిదాయకం
భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు,
అన్నివిధాలా విజయాలను
అందించాలని కోరుకుంటూ..."

వాస్తవం జనోదయ

అశేష జనాదరణతో, అకుంఠిత దీక్షతతో

నిత్యం ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ...



**మానసాని కృష్ణా రెడ్డి**

వాస్తవం, జనోదయ

ప్రధాన సంపాదకులు

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు విడుదల

వాస్తవం : మద్దూరు

మహిళా వారోత్సవాల సందర్భంగా మద్దూరు మండలంలోని జాగృతి మండల సమాఖ్య కార్యాలయంలో ప్రత్యేక మండల సమాఖ్య సమావేశం ఏర్పాటు చేసిన ఎపిఎమ్ ప్రకాషం ఆధ్వర్యంలో రుణమేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘ సభ్యురాళ్లకు ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాల కోసం రుణాలు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన రుణాల గొర్రె పొట్టేళ్ల పెంపకంకు రూ.2,00,000, కోడి పిల్లల పెంపకం మదర్ యూనిట్ రూ.3,00,000, పెరటి కోళ్ల పెంపకం రూ.1,70,000, షాప్ కట్టర్స్ 2 యూనిట్లు రూ.1,00,000, గ్రాస్ కట్టర్ 2 యూనిట్లు రూ.20,000 అదేవిధంగా రబీ 2024-25, ఖరీఫ్ 2025-26 సంవత్సరాలకు గాను ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిషన్ డబ్బులు రూ.27,63,645, బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించి 630 సంఘాలకు గాను వడ్డీ లేని రుణాలుగా రూ



.60,97,446 విడుదల చేశారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబానికి ఆసరాగా నిలవాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సమాఖ్య నాయకులు ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రతినిధులు, వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

# జిల్లా ఈడిఎం చల్లా దుర్గారావు

వాస్తవం : మాడుగులపల్లి

మండల కేంద్రంలోని మీసేవ ఆధార్ కేంద్రాన్ని నల్లగొండ జిల్లా ఈడిఎం (ఎలక్ట్రానిక్ డిస్ట్రిక్ట్ మేనేజర్) చల్లా దుర్గారావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు కేంద్రంలో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ సేవలు, వివిధ ధ్రువపత్రాల దరఖాస్తులు స్టేషనరీని ఆయన స్వయంగా నిశితంగా పరిశీలించారు. ప్రజలతో ముఖాముఖి తనిఖీలో భాగంగా మీసేవ సర్వీసుల కోసం వచ్చిన మండల ప్రజలతో చల్లా దుర్గారావు నేరుగా మాట్లాడారు కేంద్రంలో సేవలు సకాలంలో అందుతున్నాయా? నిర్వాహకుల తీరు ఎలా ఉంది? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఈడిఎం చల్లా దుర్గారావు కీలక ఆదేశాలు ఈ సందర్భంగా చల్లా దుర్గారావు మాట్లాడుతూ మీసేవ కేంద్రాల్లో ప్రజలు అప్లికేషన్ చేసుకున్న తర్వాత ఆ దరఖాస్తు పత్రాలను (హార్డ్ కాపీలను) మళ్లీ ఎక్కడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు దరఖాస్తు ప్రక్రియ పూర్తి కాగానే ఆన్‌లైన్ లోనే నేరుగా అప్లికేషన్ అప్‌లోడ్ అయిపోతుందని, కాబట్టి ప్ర



జలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని వివరించారు. కేంద్రానికి వచ్చే మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేగంగా సేవలు అందించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన రుసుములను మాత్రమే వసూలు చేయాలని, అధిక రుసుములు వసూలు చేయకూడదని మీసేవ యాజమాన్యానికి చల్లా దుర్గారావు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డిస్ట్రిక్ మేనేజర్ శివ మీసేవ కేంద్ర నిర్వాహకులు, సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

## మోత్కూర్ ఫస్ట్ అంగన్వాడి సెంటర్లో ప్రజా పాలన ప్రగతి నివేదన

వాస్తవం : మోత్కూర్

మహిళ వారోత్సవాలు ఇందులో 1000 ప్రోగ్రాం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి సిడిపిఓ నాజీ మేడం సూపర్వైజర్ జోతమ్మ హాజరైనారు సిడిపిఓ మాట్లాడుతూ తౌసండ్ డేస్ గురించి వివరించినారు. గర్భం దాల్చిన తల్లులకు తీసుకోవలసిన జాగ్రత్తల అనుబంధాహారం బరువులు గురించి వివరించినారు సూపర్వైజర్ మాట్లాడుతూ కిశోర బాలికలు థౌసండ్ డేస్ గురించి ఎక్కువ అవగాహన కలిగి ఉండాలని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో అం



గన్వాడీ టీచర్స్ ఎం సునీత బియాకలక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.

# మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సన్మానించిన భూనిర్వాసితులు

### డేంజర్ జోన్ సమస్య పరిష్కారానికి రూ.261 కోట్ల నిధుల మంజూరుపై కృతజ్ఞతలు

వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని ధన్వాడలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును తాడిచెర్ల-కాపురం టీఎస్ జెన్‌కో భూనిర్వాసితుల కమిటీ సభ్యులు, డేంజర్ జోన్ పరిధిలోని ప్రజలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. తాడిచెర్ల జెన్‌కో డేంజర్ జోన్‌లోని నివాస గృహాల సేకరణ కోసం టీఎస్ జెన్‌కో నుంచి రూ.261 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో మంత్రి చేసిన కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ...ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్య పరిష్కారానికి మంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. నిధుల మ



ంజూరుతో డేంజర్ జోన్ పరిధిలోని కుటుంబాలకు ఊరట లభించనుందని, వారి పునరావాస ప్రక్రియ వేగవంతం కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతాభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసితుల కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# లద్నూరు రిజర్వాయర్ క్రింద బీటీ రోడ్డుపై ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీలు



### ప్రమాద హెచ్చరికల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో గ్రామస్తుల వర్షం

వాస్తవం : మద్దూరు

మద్దూరు మండలం లద్నూరు గ్రామంలో రిజర్వాయర్ క్రింద ఉన్న బీటీ రోడ్డుపైకి నీరు ఉబికి వచ్చి ప్రమాదకరంగా మారింది. రోడ్డుపై నీటి బుడగలు వస్తుండటంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని గ్రామ మాజీ సర్పంచ్ రామడుగు బాలరాజ్, మల్లారపు నర్సయ్య, జర్నలిస్ట్ ఆశిష్ స్పందించి వారి ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రిజర్వాయర్ క్రింది నుంచి నీరు ఉబికి వస్తు రోడ్డు ప్రమాదకర లోతైనా గుంతలు పడిన ఆర్ అండ్ బీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలను తొలగించక పోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇప్పటికే ఎంతో మంది ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, ముళ్ల పొదలను తొలగించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో వాహనదారులకు కొంత మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రోషన్ , అమోస్, రుత్విక్ రాజ్, చిన్ను పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం 2002 - 03 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ ఎస్ సి విద్యార్థుల కలయిక ఒక పండగ వాతావరణంలా ఉందని ముచ్చటించుకుంటూ ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గడిపిన పాత విషయాలను నెమరు వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ..... సమాజం లో ఉపాధ్యాయుల ఘనత చాలా గొప్పదని, దిశా నిర్దేశం చేశారు. ఈ గురువులని గురువుల గొప్పతనం గురించి తెలిపారు. గురువు అంటే మన మనసులో ఉండే మూఢనమ్మకాలను, భయాలను తొలగించి అభ్యుదయం వైపు నడిపించే ఒక సైంటిస్ట్ అని, అజ్ఞానంతో అడుగులు వేసి స్కూల్ వాతావరణంలో కూర్చుంటే జ్ఞానంతో ప్రపంచానికి పరిచయం చేసేది ఈ గురువులని అన్నారు. అలాంటి గురువులను ప్రతి ఒక్కరిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలాంటి ఉపాధ్యాయులతో గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పాఠశాల లో చదువుకున్న వారు గవర్నమెంట్ రంగాల్లో ప్రైవేట్ రంగాల్లో, రాజకీయ రంగాల్లో రానిస్తున్నమని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు సిద్ధం

### వ్యవసాయ అధికారిని అరుణకుమారి

వాస్తవం : మాడుగుల

మాడుగుల మండలంలోని.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ మాడుగుల యందు రైతులకు 50% సబ్సిడీపై జనుము.జీలుగా విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయంలో సేంద్రియ సేద్యాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం జనుముజీలుగా విత్తనాలు తొలకరి వర్షాలకు పొలంలో చల్లి మోగాలెత్తు కాగానే కలియ దున్నే విధంగా రైతులకు జనుము.జీలుగ విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది దీని ద్వారా పొలానికి కావలసిన నత్రజని భాస్వరము సేంద్రియ పద్ధతిలో అందుతుంది నేల లో తేమ నిలుపుకునే గుణం పెరుగుతుంది మొక్కలకు సేంద్రియన కర్బనం నత్రజని లభిస్తుంది కావున రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి జనుము విత్తనాలు 40 కేజీల బస్తా పూర్తి ధర 6220 రూపాయలు కాగా 50 % సబ్సిడీపై 3110 రూపాయలకు ఇవ్వడం జరుగుతుంది.అదేవిధంగా జీలుగా 30 కేజీల బస్తా 4905 రూపాయలు కాగా 50% సబ్సిడీపై 2,452.50 పైసలు.ఇట్టి విత్త



నాలను పొందడానికి రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ జిరాక్స్.అకౌంట్ జిరాక్స్ లతో పిఏసిఎస్ నందు సంప్రదించగలరని మండల వ్యవసాయ అధికారి డి. అరుణకుమారి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిత దేవయ్య మాజీ ఎంపీపీ జంగయ్య.పిఏసిఎస్ స్టాఫ్ చంద్రయ్య శ్రీకాంత్ రైతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తికుంటపల్లిలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



వాస్తవం : ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండలంలోని పత్తికుంటపల్లి గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ జుట్టు శేఖర్ శుక్రవారం ప్రారంభించారు. 120 మీటర్ల పొడవుతో సుమారు రూ.5 లక్షల అంచనా వ్యయంతో ఈ సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగానే ఈ పనులు చేపడుతున్నామని సర్పంచ్ జుట్టు శేఖర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంజీవ్, ఉప సర్పంచ్ మనోహర్ రెడ్డి, ఏఈ రాజేష్, గ్రామ కార్యదర్శి సాయి సుధ, వార్డు సభ్యులు,భారతి,పూజ,రాజమణి, రవి. భాస్కర్,చింతలపల్లి చిన్న శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ ,రమణ రెడ్డిలు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్దే ధ్యేయంగా పథకాలు అమలు

### రాష్ట్రంలో ఎస్ హెచ్ జీ లకు బ్యాంక్ లింకేజ్ కింద 57 వేల కోట్ల రుణాలు పంపిణీ చేశాం

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌బి బ్యాంక్ లింకేజ్ రుణాలు, ధాన్యం కొనుగోలు కమిషన్ చెక్కుల పంపిణీ

### వివిధ స్టాల్స్ ప్రదర్శన

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాష్ట్రంలోని మహిళల ఆర్థిక అభివృద్దే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మహిళా సంక్షేమ వారోత్సవాల కింద మహిళా స్వయం సహాయక సభ్యులకు బ్యాంక్ లింకేజీ రుణాల పంపిణీ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్ కే ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.337 సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ. 40 కోట్లు, ఎఫ్ పీసీ, ఎఫ్ పీజీ సీఐఎఫ్ కింద 42 సంఘాలకు రూ.1 కోటి ఐదు లక్షలు, శ్రీనిధి రూరల్ కింద 278 సంఘాలకు రూ.7 కోట్ల 13 లక్షలు, బ్యాంక్ లింకేజీ మెప్మా రుణాలు 55 సంఘాలకు రూ.6 కోట్ల 33 లక్షలు, శ్రీ నిధి మెప్మా 61 సంఘాలకు రూ. కోటి 50 లక్షల విలువైన చెక్కులను మహిళా సంఘాల బాధ్యులకు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు.అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించే సంఘాలకు రూ. 11,36,113 కమిషన్ చెక్కును అందజేశారు. స్టాల్లు ఏర్పాటు చేయగా, ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.....మార్చి 6 న 99 రోజుల కార్యాచరణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని గుర్తు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలపై వివరించడం.. భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు కార్యక్రమం కోసం ప్రభుత్వం ఈ కార్యాచరణ అమలు చేస్తుందని వివరించారు. రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు 57 వేల కోట్లు బ్యాంక్ లింకేజ్ రుణాలు మంజూరు చేశామని వెల్లడించారు. రుణాలకు సంబంధించిన వడ్డీని తిరిగి చెల్లించామని తెలిపారు.ప్రతి మహిళను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రజా ప్రభుత్వం వివిధ పథకాలు, రుణా





లను మంజూరు చేస్తుందని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 60 శాతం మహిళల సంఘాలకే ఇచ్చామని తెలిపారు.ప్రతి పథకంలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు వెళ్తున్నామని, ప్రజలను, మహిళలను భాగస్వా ములను చేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని, సిరిసిల్ల లో 37వేల మందికి ఇస్తున్నామని వెల్లడించారు. రెండో దశలో కోటి చీరలకు ఆర్డర్ ఇచ్చామని తెలిపారు.మహిళా సంఘాలకు మంజూరు చేసిన బస్సులతో ప్రతి నెలా రూ.68 వేల ఆదాయం వస్తుందని వివరించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఉత్తమ పనితీరుతో సేవలు అందిస్తున్నారని కొనియాడారు. మహిళా సంఘాలకు ఆధ్వర్యంలో ఎరువుల షాపు లు ఇవ్వాలని, మహిళా సంఘాలకు ప్రతి మండలానికి ఒకటి రైస్ మిల్లు ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్ లలో ఉచిత ప్రయాణం పథకం కేరళలో కూడా అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. చక్కటి సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయని తెలిపారు.అన్ని వర్గాల ప్రయోజనమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. రైతులకు ఒకే సారి రూ. రెండు లక్షల రుణ మాఫీ చేశామని, నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఊపు అందుకున్నాయని పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణాలకు రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించడం ఎక్కడా లేదని స్పష్టం చేశారు. వచ్చే నెల జూన్ 2 వ తేదీ తరువాత మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. మహిళలు రాజకీయ రంగంలోకి కూడా రావాలని సూచించారు. మన జిల్లా అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రతిభ చూపి మిగతా జిల్లాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. మార్చి 6 న సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. 10 థీమ్ లతో 10 శాఖల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంక్షేమ వారోత్స వాల్లో భాగంగా బాల్య వివాహాల నిర్మూలన, మహిళలపై లైంగిక వేధింపుల నివారణ నిషేధము పరిష్కారాల చట్టం 2013 వివిధ అంశాలపై అవగాహన కల్పించామని వెల్లడించారు. జిల్లాలోని మహిళా సంఘాలు తీసుకుంటున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని, స్వయం ఉపాధి వైపు ఉపయోగించాలని పిలుపు నిచ్చారు.మహిళా స్వయం సహాయక సంఘాల ఎన్ పీఏ తక్కువగా ఉందని తెలిపారు. మన జిల్లా నుంచి ఉత్తమ అవార్డ్ తీసుకున్నామని గుర్తు చేశారు. బ్యాంక్ రుణాలను తినుబండారాలు, కిరాణా షాప్, మగ్గం వర్క్ ఇతర ఉపాధి పొందే వాటి కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా ప్రభుత్వ సబ్సిడీ పథకాలు ఉన్నాయని, వాటి వివరాలు సంబంధిత శాఖల వద్ద పొందాలని పిలుపు నిచ్చారు.జిల్లాలో ఆయా మండలాలకు కేటాయించిన బస్సులతో ప్రతి నెలా ఆదాయం వస్తుందని వివరించారు. సోలార్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు.ధాన్యం కొనుగోళ్లు మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయని, విజయవంతంగా కొనుగోలు చేస్తున్నారని వెల్లడించారు.వృద్ధ మహిళలు, కిశోర బాలికలకు మహిళా సంఘాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాంక్ ల కార్యకలాపాలు, అకౌంట్ తీయడంపై అవగాహన కిశోర బాలికలకు వస్తుందని, వారు సామాజిక అంశాలు, స్వయం సమృద్ధి తదితర అంశాలపై చర్చా చేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం మహిళలే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని, స్కూల్ యూనిఫాంలు కుట్టించే బాధ్యత, అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మత్తు పనులు మహిళా సంఘాలతో చేయించామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు ఏమైనా స్వయం ఉపాధి ఆలోచనలు, ఇతర సహాయం కోసం అధికార యంత్రాంగం సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వీర్నపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మెప్మా ఏఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు. తహసీల్దార్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వచర్లలో అగ్నిప్రమాదం

### తాటి చెట్లు అగ్నికి ఆహుతి

వాస్తవం : రామగిరి

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామ పరిధిలో పంట పొలాల్లో కొయ్యకళ్లను కాల్చివేయడానికి రైతులు పెట్టిన మంటలు అదుపుతప్పి పక్కనే ఉన్న తాటివనానికి వ్యాపించాయి.ఈ ప్రమాదంలో ఎన్నో తాటి,ఈత చెట్లు అగ్నికి ఆహుతికావడంతో గౌడ కులస్తుల జీవనాధారం తీవ్రంగా దెబ్బతింది.గ్రామంలో ఈ ఘటన విషాదాన్ని నింపింది.విషయం తెలుసుకున్న వెంటనే మాజీ జడ్పీటీసీ,లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.బాధిత గౌడ కుటుంబాలను పరామర్శిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."తాటి,ఈత చెట్లు గౌడ కులస్తుల కుటుంబాలకు ప్రధాన జీవనాధారం.ఒక్క చెట్టు కాలిపోవడం అంటే ఒక కుటుంబం ఆశలు,భవిష్యత్తు కాలిపోవడమే.ప్రభుత్వం,సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు తగిన న్యాయం చేయాలి" అని కోరారు.అలాగే రైతులకు విజ్ఞప్తి చేస్తూ...పొలాల్లో కొయ్యకళ్లను కాల్చడం వల్ల భూసారం తగ్గిపోవడమే కాకుండా ఇలాంటి అగ్నిప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉంటుందని తెలిపారు.కొయ్యకళ్లను నీ



టిలో మురగపెట్టి జమ్ము కొట్టినట్లయితే అది సహజ ఎరువుగా ఉపయోగపడుతుందని,రైతులు అగ్ని ప్రమాదాలకు దారితీసే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ అగ్నిప్రమాద సమయంలో కాంగ్రెస్ నాయకులు గంట వెంకటరమణారెడ్డి,తోట చంద్రయ్య,బుచ్చయ్య, ముస్త్యాల శ్రీనివాస్,అవినాష్ గౌడ్,కాట రాజేందర్ గౌడ్,కాట మల్లయ్య,కాట శంకర్, వీరవెంకటసది, కుర్ర రమేష్,బూరుగు రమేష్ తదితరులు గ్రామస్తులతో కలిసి మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించారు.వారి ప్రయత్నాలతో పరిస్థితి కొంతమేర అదుపులోకి రావడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీకి రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

### మంత్రి శ్రీధర్ బాబు

### తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా

వాస్తవం : కాటారం

కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పండించిన ప్రతి గింజకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ సం



దర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించిన మంత్రి, గతంలో రైతుల సమస్యలను పట్టించుకోని పార్టీలు, రైతుల కష్టసుఖాల్లో అండగా నిలవని వారికి రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తిరుమల, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,మార్కెట్ యార్డు సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మార్కెట్ కమిటీ సభ్యులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికునికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి

వాస్తవం : మోత్కూర్

గుండు వెంకటనర్సు చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున అర్హులైన చేనేత కార్మికులందరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతూ, అదనపు కలెక్టర్ బాస్కర్ రావు గారికి మరియు సహాయ సంచాలకులు చేనేత మరియు జోలి శాఖ అధికారి ఏడీ శ్రీనివాసరావు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ....చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటల ఫలితంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో యాభై సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి వృధాప్య పెన్షన్ మంజూరు చేశారని తెలిపారు.గతంలో చేనేత సహకార సంఘాల సభ్యులకు నిరుపేద చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు ఉండేవని, కాని వాటిని రద్దు చేయడంతో ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆసరా పెన్షన్ కోసం కొత్తగా దరకాస్తు చేసుకొనుటకు వయస్సు



కు సంబంధించి ఆధార్ కార్డు , ఓటర్ ఐడి కార్డు ద్వారా నిర్ధారణ జరుగుతున్నప్పటికి చేనేత కార్మికులకు 50 సం రాలకే అర్హత కలిగి ఉన్నందున చేనేత గుర్తింపు కార్డు ఉంటేనే వర్తిస్తుందని అధికారులు చెప్పడంతో చేనేత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అర్హత కలిగి జియోట్యాగ్ ఉన్న ప్రతి చేనేత కార్మికునికి పెన్షన్ పొందే విధంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు బోడ ఆంజనేయులు,చెన్న రాజేష్,పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జియంలు



వాస్తవం : రామగిరి

జూన్ 2 తేదీన నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో చేయవలసిన ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు వారు మాట్లాడుతూ ఈ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసే వివిధ రకాల స్టాల్స్,సభ ప్రాంగణం,అమర వీరుల స్తూపం వద్ద ఏర్పాట్లను ఏ విధంగా చేయాలో అలాగే వేడుకలకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచిస్తూ,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు,పరిసర ప్రాంతాల వారు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని పేర్కొన్నారు.వారి తో పాటు ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి ,ఇంచార్జ్ ఎస్వోటు జియం పి.రాజారెడ్డి,ఐ ఈ డిజియం బి.టి.మురళీ కృష్ణ, సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,ఏరియా వర్క్ షాప్ డిజియం చక్రవర్తి,ఇంచార్జ్ సెక్యూరిటీ అధికారి కోల శ్రీనివాస్ తో పాటు ఇతర అధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఫీజుల దోపిడీపై కొరడా ఝుళిపించాలి



### AISF డిమాండ్

### ఏంఈవోకి వినతి పత్రం అందజేత

వాస్తవం : మోత్కూర్

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఫీజుల నియంత్రణ చట్టాన్ని తుంగలో తొక్కి, ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ AISF ఆరోపించింది. ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సమితి ఆదేశాల మేరకు ఏం ఈ వో గారిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు జిట్టా గౌతం మాట్లాడుతూ, "ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తెచ్చినా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. ట్యూషన్ ఫీజు, డెవలప్మెంట్ ఫీజు, బిల్డింగ్ ఫండ్ పేరుతో పాఠశాల యాజమాన్యాలు తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయి. దీంతో పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువులు భారంగా మారాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై తక్షణ విచారణ జరపాలి.ఫీజుల నియంత్రణ చట్టాన్ని కచ్చితంగా అమలు అన్ని స్కూళ్లు ఫీజుల వివరాలు బహిరంగంగా ప్రకటించాలి.అని అన్నారు.విద్య హక్కును వ్యాపారంగా మార్చడాన్ని సహించదు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కరుణాకర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహమేరా జీవితమంటే !

## ఆపదలో ఉన్న స్నేహితురాలికి ఆపన్నహస్తం అందించిన 2006-07 ఎస్ ఎస్ సి బ్యాచ్

వాస్తవం : బూర్గంపహాడ్

మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ 2006-2007 పదవ తరగతి పూర్వ విద్యార్థులు స్నేహానికి నిజమైన అర్థం చెప్పారు.వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్‌లోని కుక్కునూరుకు చెందిన ఆవుల నాగమణి 2022లో చింతచిగురు కోస్తూ ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడి నడుం విరిగి మంచాన పడింది. దీంతో ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ప్రమాద విషయం తెలుసుకున్న ఆమె స్నేహితులు ఇటీవల పాల్వంచలోని పెద్దమ్మతల్లి ఆలయం వద్ద 50 మంది పూర్వ విద్యార్థులు గెట్ టు గెదర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ సి హెల్పింగ్ నేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు తాళ్ల రాజశ్రీరెడ్డి సహకారంతో, పల్లంటి రమేష్, ఇనుమల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తోటి మిత్రుల నుంచి రూ.32,500 నగదు సేకరించారు.నగదుతో పాటు మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను కుక్కునూరులోని నాగమణి నివాసానికి స్వయంగా వెళ్లి అందజేశారు.భవిష్యత్తులో ఎలాంటి కష్టం వచ్చినా తామంతా అండగా ఉంటామని స్నేహితురాలి కుటుంబానికి హామీ ఇచ్చారు.ఎస్ ఎస్ సి హెల్పింగ్ నేచర్ ఫౌండేషన్ స్థాపకుడు రాజశ్రీ రెడ్డి స్నేహితులకే కాకుండా ఆపదలో ఉన్న ఎవరికైనా తమవంతు సాయం అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు ఇలేక,మల్లేశ్వరి,రాధ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ పి మహిళ రాష్ట్ర నాయకురాలికి ఘన సత్కారం



వాస్తవం : వేములవాడ

తెలంగాణ రాజ్యాధికార పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వనజ కు శుక్రవారం వేములవాడకు విచ్చేసిన సందర్భంగా పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ పరిస్థితి, పార్టీ నిర్మాణం, సభ్యత్వ నమోదు కార్యక్రమం తదితర పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు.పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై కూడా అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ పి రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు దండు వినోద్, పార్టీ నాయకులు,మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులతో సమీక్ష

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లాలో జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్లజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, సంబంధిత అధికారులతోశుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.... రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పరేడ్ గ్రౌండ్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.వేడుకలకు సంబంధించి జెండా ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.వేడుకల వద్ద వైద్య బృందాలచే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని ఆదేశించారు.సిరిసిల్ల పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా తయారు చేయాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కలెక్టరేట్ ఏఓ రామ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన అంగన్ వాడి కేంద్రం ప్రారంభం



వాస్తవం : వేములవాడ

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి లో నిర్మించిన నూతన అంగన్ వాడీ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు.చిన్నారుల చదువుకు అంగన్ వాడీ పునాది అని ఆది శ్రీనివాస్ వెల్లడించారు. చిన్నారులకు అన్నప్రాసనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ లు, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు , వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రహదారి అధ్వానం

## మోత్కూరు రహదారి దుస్థితిపై బీజేపీ నిరసన

వాస్తవం : మోత్కూర్

మండలంలోని దత్తప్పగూడెం నుండి ముషిపట్ల మీదుగా మోత్కూరు వరకు ఉన్న రహదారి అధ్వాన్న స్థితికి చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని బీజేపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, రహదారి పూర్తిగా దెబ్బతినడంతో వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించడంలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అలాగే, రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి, ఆధునిక ప్రమాణాలతో విశాలమైన నూతన రహదారిని నిర్మించాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళల్లో వీధి దీపాలు సరిగా వెలగకపోవడంతో ప్రమాదాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారి పునర్నిర్మాణ పనులు చేపట్టడంతో పాటు వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రజల భద్రత, ప్రయాణ సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, కిషన్ మోర్చా అధ్యక్షులు బిముడి తిరుమలరెడ్డి, ఉపాధ్యక్షులు గుంటి సతీష్, నరేందర్, మహేష్ తదితరులు నిరసన వ్యక్తం చేశారు.రోడ్లు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి -- ప్రజల ప్రాణాలను కాపాడండి, రహదారిని వెంటనే పునర్నిర్మించండి!"




# గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలి

వాస్తవం : సిరిసిల్ల



గోమాతను జాతీయ జంతువుగా ప్రభుత్వ ప్రకటించాలని విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రచార జిల్లా అధ్యక్షులు బత్తు ల్ వార్ మోహన్ కోరారు. ముస్లిం మత పెద్దలు కూడా గోమాతను జాతీయ పశువుగా ప్రకటించాలని కోరుతున్నారని, హిందూ సమాజానికి చెందిన సాధువులు, సంతులు, వివిధ హిందూ సంఘాలు కూడా ఇదే డిమాండ్‌ను వ్యక్తం చేస్తున్నాయని మోహన్ తెలిపారు.భారతదేశంలోని అన్ని మతా లు, అన్ని ధర్మాలకు చెందిన ప్రజలు గోమాతను జాతీయ పశువుగా ప్రకటించాలని కోరుతున్న ఈ నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే గోమాతను జాతీయ ప శువుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

# సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

## పీఆర్టీయూటీ మండల అధ్యక్షులు ఎస్ ఎస్ ఎస్ రవికుమార్ డిమాండ్

వాస్తవం : చర్ల

సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పీఆర్టీయూ టీఎస్ చర్ల మండల అధ్యక్షుడు ఎస్.ఎస్.ఎస్ రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ–పెండింగ్ బిల్లులు: ప్రతి నెలా రూ. 700 కోట్ల చొప్పున చెల్లిస్తామన్న పెండింగ్ బిల్లులను గత మూడు నెలలుగా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు అవసరాల కోసం జెడ్.పి.జీ.పీ.ఎఫ్, టీఎస్.జీఎల్ఐ లోన్లు పెట్టుకుని మూడు నెలలుగా ఎదురుచూస్తున్నారని బిల్లులు శాంక్షన్ అయి ఐఎఫ్ఎంఎస్ ఈ–కుబీర్‌కు పంపి సంవత్సరం గడిచినా చెల్లింపులు జరగడం లేదని సరెండర్ లీవులు, పెండింగ్ సప్లిమెంటరీ బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతున్నందున ఈ నెలలోనే అన్ని



బకాయిలు చెల్లించి ఉపాధ్యాయులను ఆదుకోవాలి తెలిపారు. చర్లలో జరిగినఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు. సీనియర్ సభ్యులు సి. హెచ్. వేణుగోపాల్, బి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వీరభద్రం, జిల్లా నాయకులు గురుమూర్తి, నాయకులు వీరమోహన్, పున్నం వెంకటరమణ, పలక నాగేశ్వరరావు, రామకృష్ణ, కాంతారావు, రమణయ్య, రామారావు తదితరులు హాజరయ్యారు.

# శ్రీనివాస్‌ను పరామర్శించిన కవ్వంపల్లి

వాస్తవం : శంకరపట్నం

శంకరపట్నం మండల కేంద్రానికి చెందిన సామల శ్రీనివాస్ ను హైదరాబాద్ పంజాగుట్టలోని సువిధ హాస్పిటల్ రిహాబిలిటేషన్ సెంటర్ లో చికిత్స పొందుతున్న శ్రీనివాసును శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్, డాక్టర్ సెల్ అడ్వయిజర్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. ఇటీవల విధులు ముగించుకొని బైక్ పై ఎరడపల్లి మీదుగా కేశవపట్నం వెళుతుండగా జరిగిన ప్రమాదంలో శ్రీనివాస్ తలకు తీవ్ర గాయాలై హైదరాబాద్ లో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కు సంబంధించిన వైద్య నివేదికలను ఆయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసు



కున్నారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ సభ్యుడు, మాజీ జెడ్పీసీ బత్తిని శ్రీనివాస్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి, హనుమంతు తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## బిజెపి రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్

వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని లింగారెడ్డి పేట గ్రామానికి చెందిన కమ్మరి వికాస్ చారి, శివగోని నవీన్ గౌడ్, మన్నే మహేందర్, వర్గంటి బాలరాజ్ లు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ సహకారంతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చొరవతో 10,6,500 రూపాయలు మంజూరు కావడం జరిగింది. శుక్రవారం లింగారెడ్డి పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, బిజెపి మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ తో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశా



రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి నిరుపేదలకు గొప్ప వరం లాంటిదని ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.


జర్నలిస్ట్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# కోడం శ్రీనివాస్‌కు ఘనంగా నివాళులర్పించిన మాల సంఘం



వాస్తవం : గోదావరిఖని

స్థానిక గోదావరిఖని మాల సంఘం మరియు బహుజన దళిత సంఘాల ఆధ్వర్యంలో అందరివాడు మరియు సుపరిచితుడు డాక్టర్ అనిల్ కుమార్ ,మత్తు డాక్టర్ దయానంద్ అసిస్టెంట్ కోడెం శ్రీనివాస్ శుక్రవారం వడదెబ్బతో మరణించిన సందర్భంలో వారికి ఘనంగా నివాళులర్పించిన మాల సంఘం గోదావరిఖని మరియు దళిత బహుజన సంఘ నాయకులు కోడం శ్రీనివాస్ డాక్టర్ల దగ్గరనే కాకుండా ప్రజల దగ్గర నిరుపేదల దగ్గర కూడా మనోడు, మంచోడు , అనే పేరును ప్రజలతో ప్రజల గుండెల్లో కూడా సుస్థిర స్థానం సంపాదించుకున్నారు సామాన్య ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు డబ్బులు లేకపోయినా డాక్టర్లతో మాట్లాడి వారికి చేయూతగా తన వంతుగా సహాయం చేసేటువంటి గొప్ప మనసున్న వ్యక్తి అలాంటి వ్యక్తి ఈరోజు మనల్ని వదిలిపోవడం చాలా బాధాకరం అని మాల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మాలెం మధు అన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నేల కంటి రాము కార్పొరేటర్ మేకల సమ్మయ్య పిట్టల వెంకటి నూకల మొండి నంది నరేష్ కొండా సురేష్ వెంకటేశ్వర్లు ఎరుకల లింగమూర్తి పల్లె బాబు నంది నాగేష్, జగదీష్ వేణు చింతల సతీష్ యుగేందర్ ప్రేమ్ పేద రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# థాయిలాండ్‌లో అంతర్జాతీయ టేక్వాండో ఛాంపియన్‌షిప్




వాస్తవం : రాజేంద్రనగర్

థాయ్‌లాండ్‌లో మే 29 నుండి జూన్ 1 వరకు అంతర్జాతీయ టేక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలలో మణికొండ లోని సోమస్‌ఫిట్ వ్యవస్థాపకుడు, అంతర్జాతీయ రెఫరీ, కోచ్ విజయ్ కుమార్ సోమా మార్గదర్శకత్వంలో ఇండియా తరపున 19 మంది సభ్యుల బృందం పాల్గొననుంది. ఇందులో రాణి సమర విధాత్రి, దేవి పల్లె, రక్ష్య వర్మ, కరెన్ శామ్యూల్ వర్గీస్, నైషా పర్మార్, రియా సాయి సపూర్, వృతి గాడ్బోలే, ఐరా అలీనా అహ్మద్, రియా మిలింద్ మహాజన్, హన్సిక చకిలం, రుహాన్ పర్మార్, ఆరుష్ రెడ్డి, నోముల బద్ధం, అయాన్ అహ్మద్, దర్ష్ పరాఖ్, జతన్ షా, మోహిత్, సాయి పిచికా, వీర్ దేవరకొండ, రోనిట్ విలియమ్స్, కబీర్ దుంబరే, శ్రీయాన్ చకిలంలు మాస్టర్ విశాల్ పర్మార్ నాయకత్వంలో ఆడనున్నారు. టీమ్ మొత్తం స్పారింగ్, పూమ్సే, స్పీడ్ కిక్, స్పీడ్ పంచ్ మరియు వర్చువల్ టేక్వాండోలలో తమ నైపుణ్యాలను ప్రదర్శించనున్నారు, 83 ఈవెంట్ విభాగాలలో పోటీ పడడానికి, అంతర్జాతీయ తైక్వాండోలో మన దేశ బృందం ప్రతిభను ప్రదర్శించేందుకు ఉత్సుకతతో ఉందని విజయ్ కుమార్ సోమ తెలిపారు. థాయ్‌లాండ్‌లో జరిగే ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకు తోడ్పాటును అందించిన నిర్వాహకులు, మద్దతుదారులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుతూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# బీ.టెక్‌లో మైనింగ్ కోర్సు మంజూరు చేయాలని కోరిన మంత్రి పొన్నం

## సీఎం రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా వివరించిన మంత్రి

వాస్తవం : హుస్నాబాద్

ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు, ఆసక్తి మరియు సామర్థ్యం ఉన్నా కూడా ప్రైవేటు కళాశాలలు, విశ్వ విద్యాలయాలలో అధిక ఫీజుల కారణంగా మైనింగ్ కోర్సును చదవలేకపోతున్నారని, హుస్నాబాద్ ప్రాంతంలో ఉన్న విద్యార్థులకు మైనింగ్ కోర్స్ ను ప్రవేశపెట్టినట్లయితే ఎంతో లాభం గా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు. హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో మైనింగ్ కోర్సు లేకపోవడం వల్ల సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని, ఈ లోటును తీర్చడానికి బీ.టెక్ లో మైనింగ్ కోర్స్ ప్రవేశపెట్టినట్లయితే విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం ఉండదని, హుస్నాబాద్ ప్రాంతం బొగ్గు గనుల ప్రాంతంలో ఉండడం గనుల పరిశ్రమలకు సమీపంలో ఉండటం వల్ల మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సును ప్రవేశ పెట్టడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ సంస్థలలో మైనింగ్ ఇంజనీరింగ్ చదవడానికి అవకాశాలు చాలా పరిమితంగా ఉన్నాయి కాబట్టి దేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా అర్హత కలిగిన మైనింగ్ ఇంజనీర్లకు డిమాండ్ పెరుగుతున్న కారణంగా ఈ కోర్సును ప్రవేశపెట్టినట్లయితే ఈ ప్రాంత విద్యార్థులకు ఆశాజనకంగా ఉంటుందన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాలలో సింగరేణి కాలరీస్ ద్వారా బొగ్గు తవ్వకం కార్యకలాపాలు ఎక్కువగా ఉన్నాయి. అందువల్ల ఈ కోర్సు ప్రయోజనకరంగా ఉంటుంది. కాబట్టి హుస్నాబాద్ లోని శాతవాహన యూనివర్సిటీ కాలేజీలో మైనింగ్ ఇంజనీరింగ్ కోర్సును ప్రవేశపెట్టడాన్ని అలాగే అవసరమైన సిబ్బందిని మంజూరు చేయాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.



PONNAM PRABHAKAR
M.A., LL.B.
Minister for Transport, BC Welfare,
Government of Telangana

Off : Dr. B. R. Ambedkar Telangana State Secretariat, Room No. 27, 5th Floor, Hyd-22.,
Ph : 040-23459924/25
E-mail : transportministerpeshi@gmail.com
Res : Quarter No.5, Ministers Quarters, Road No.12, Banjara Hills, Hyd-34.,
Ph: 040-29553983

Lr.No.238 /M(T&BCW)/GV/2026, dt.29.05.2026

Respected Sir,

I wish to bring to your kind notice about the growing importance of Mining Engineering as a field of study and employment, especially in regions like ours which are located in the coal belt area. Telangana, particularly the northern districts, has a strong presence of coal mining activities through Singareni Collieries. There is an increasing demand for qualified mining engineers both within the country and across the world.

However, at present, opportunities to pursue B.Tech (Mining Engineering) are very limited, especially in government institutions. Many students from economically weaker sections, despite having interest and capability, are unable to study this course due to the high fee structure in private colleges and universities.

Since this region is situated in the coal belt area and has close proximity to mining industries, it would be highly beneficial to introduce B.Tech (Mining Engineering) in this newly established Engineering College in Husnabad town under Shatavahana University.

In light of the above, it is requested to kindly consider introducing B.Tech (Mining Engineering) course in Shatavahana University College, Husnabad along with sanctioning required staff.

With high regards,

Yours sincerely,

(PONNAM PRABHAKAR)

To
Sri A. Revanth Reddy Garu,
Hon'ble Chief Minister,
Government of Telangana State,
Hyderabad.

# గుండెపోటుతో మున్సిపల్ కౌన్సిలర్ మృతి



## నివాళిఅర్పించిన కేటీఆర్

వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల మున్సిపల్ 27వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ కాసర్ల పద్మ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. కాసర్ల పద్మ భౌతికకాయానికి రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం కల్పించారు.కేటీఆర్ తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కాసర్ల పద్మ కి ఘనంగా నివాళులర్పించారు.

# రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ



వాస్తవం : చర్ల

చర్ల మండలం సత్యనారాయణపురంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సహకార సంఘం ద్వారా రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. జీలుగా మరియు పిల్లి పెసర విత్తనాలను తెలంగాణ ప్రభుత్వ సబ్సిడీలో భాగంగా రైతులకు అందించారు. ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల గోపాల బుచ్చిబాబు చేతుల మీదుగా వివిధ రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు.వ్యవసాయ శాఖ ఏఓ లావణ్య, ఏఈఓలు రామకృష్ణ, వినీల హాజరయ్యారు.సంఘ ఉపాధ్యక్షులు ఆళ్ల నాగరాజు, సంఘ సభ్యులు ఎన్‌వీఎస్ వర్మ, సీతాపతి రాజు, సీఈఓ చిట్టిబాబు, క్రాంతి పాల్గొన్నారు. ఉప్పులూరి జగదీష్, మందపాటి రవి, హరిచరణ్, పులిగుండల గోవిందరావు, కుదునూరు తాటి రామకృష్ణ తదితర రైతులు విత్తనాలు తీసుకున్నారు.అదనపు విత్తనాలకు వినతి: ప్రస్తుతం పంపిణీ చేసిన విత్తనాలు సరిపోవడం లేదని రైతులు తెలపడంతో, ఆత్మ కమిటీ చైర్మన్ ఏడీఏతో సంప్రదించి సత్యనారాయణపురంనకు మరో 5 టన్నుల జీలుగా విత్తనాలు పంపాలని కోరారు. దీనిపై స్పందించిన ఏడీఏ రెండు మూడు రోజుల్లో విత్తనాలు పంపుతామని హామీ ఇచ్చారు.

# ప్రశిక్షణ మహాభియాన్‌తో సైద్ధాంతిక వికాసం

## బిజెపి జాతీయ నాయకుడు మురళీధర్ రావు

వాస్తవం : రాజేంద్రనగర్

పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తలలో వ్యక్తిగత సైద్ధాంతిక వికాసం కొరకు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ దోహదపడుతుందని బిజెపి జాతీయ నాయకుడు మురళీధర్ రావు అన్నారు. బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ప్రగతి రిసార్ట్స్ లో నిర్వహిస్తున్న ప్రశిక్షణ మహాభియాన్ సమావేశాలు కేంద్ర మంత్రి క్రిషన్ రెడ్డి, రామచంద్ర రావు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం రెండవ రోజు జరిగిన కార్యక్రమంలో తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మురళీధర్ రావు పార్టీ సిద్ధాంతాలు, కార్యకర్తల పాత్ర , భవిష్యత్ కార్యాచరణ పై మార్గ నిర్దేశం చేశారు. పాలన, సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా కృషి చేయాలన్నారు. బిజెపి కార్యకర్తలందరూ పార్టీని సంస్థాగతంగా బూత్ స్థాయి నుంచి అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి కలిసికట్టుగా కృషి చేయాలని శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.



# మద్దిరాల వద్ద రోడ్డు ప్రమాదం... ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని మద్దిరాల సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ అర్కల చందు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. వివరాల్లోకి వెళితే అర్కల చందు వయసు 40 సంవత్సరాలు యాదవ కులం, భార్య స్రవంతి, ఒక కూతురు, ఒక కుమారుడు, మురుమూరు గ్రామానికి చెందిన అర్కల చందు అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్,ఆటో ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డాడు.స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, గాయపడిన శ్రీనివాస్‌ను 108 సిబ్బంది గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన అర్కల చందు పార్థీక మృతదేహాన్ని సంబంధిత ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఓబీసీ మోర్చా బలోపేతంపై డాక్టర్ కె.లక్ష్మణ్‌తో రాష్ట్ర నాయకుల చర్చలు

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి

హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ ని రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు సుధమల్ల ఆనంద్ గౌడ్ నూతనంగా నియమితులైన రాష్ట్ర ఓబీసీ మోర్చా కమిటీ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుధమల్ల ఆనంద్ గౌడ్ రాష్ట్రంలో ఓబీసీ మోర్చా బలోపేతం, పార్టీ విస్తరణతో పాటు సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ తో చర్చించారు.డాక్టర్ కె. లక్ష్మణ్ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ , పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలు మరియు ఓబీసీ వర్గాల సంక్షేమ అంశాలపై సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి, పాలకుర్తి మండల అధ్యక్షులు మెరుగు నరేష్ పాల్గొని జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సమావేశం సానుకూల, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.



# కోటపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ప్రకటన



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఆదేశాలతో, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి చొరవతో కోటపల్లి మండలంలో కోటపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు కాట్రాల మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోటపల్లి మండల్ కమిటీని ప్రకటించారు.

# ఆర్జీ -1లో సింగరేణి సీఎండీ డా బుద్ధప్రకాశ్ జ్యోతి విస్తృత పర్యటన

వాస్తవం :: గోదావరిఖని

రామగుండం ఏరియాలో సింగరేణి సీఎండీ డా బుద్ధప్రకాశ్ జ్యోతి శుక్రవారం విస్తృతంగా పర్యటించి గనుల ఉత్పత్తి భద్రత కార్మిక సంక్షేమంపై సమీక్ష నిర్వహించారు జీడీకే-11 ఇంక్లైన్ గనిలో ఉద్యోగులతో ముఖాముఖి నిర్వహించి ఉత్పాదకత పెంపు నాణ్యత భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు ఈ సందర్భంగా గనిలో ఏర్పాటు చేసిన 5వ మ్యాన్ రైడింగ్ సిస్టంను ప్రారంభించారు దీని ద్వారా కార్మికులు సురక్షితంగా వేగంగా అండర్‌గ్రౌండ్ ప్రాంతాలకు చేరుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు,వ్యవస్థ ఏర్పాటులో కీలకంగా పని చేసిన ఉద్యోగులను సన్మానించారు.తదుపరి GDK-5 ఓపెన్‌కాస్ట్ గనిని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియాన్ని సందర్శించి సదుపాయాలను పరిశీలించారు అనంతరం అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉత్పత్తి లక్ష్యాలు భద్రతా ప్రమాణాలు వ్యయ నియంత్రణపై సూచన



లు చేశారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎల్ వి సూర్యనారాయణ కె వెంకటేశ్వర్లు ఎం తిరుమలరావు ఏఐటీయూసీ అధ్యక్షుడు వి.సీతారామయ్య ఆర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్ తదితర అధికారులు యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న రామగిరి మండల నాయకులు



వాస్తవం : రామగిరి

శుక్రవారం ఆర్జీ త్రీ జిఎం ఆఫీస్‌లో డిప్యూటీ సూపరింటెండెంట్ (పిఏ టు జిఎం )గా విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందిన ఎలిశెట్టి విశ్వేశ్వరయ్య ను రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారి ఉద్యోగ జీవితంలో అందించిన విశిష్ట సేవలను నాయకులు అభినందిస్తూ,విశ్రాంతి జీవితం సుఖసంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డి సి సి ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య,మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,డి సి సి కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య పటేల్,మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతానికి యువత ముందుకు రావాలి

## పంతులుపల్లి పాఠశాలలో బడిబాట కార్యక్రమం

## యువత, స్థానిక నాయకులతో ప్రత్యేక సమావేశం

వాస్తవం : నల్లబెల్లి

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం 2026-27 అమలులో భాగంగా నాగరాజుపల్లి గ్రామ పరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో యువత, స్థానిక నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రాంమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నాగరాజుపల్లి గ్రామ సర్పంచ్ ఎరుకల లలిత రఘు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వార్డు సభ్యులు ఊటుకూరి కృష్ణ, స్థానిక లెగసీ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపునకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ పాఠశాలలపై ఉన్న మోజును విడిచిపెట్టి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు. సర్పంచ్ ఎరుకల లలిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో



నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పలు సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ఉచిత అల్పాహారం, 14 రకాల వస్తువుతో కూడిన కిట్ అందించనున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి బడీడు పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లెగసీ యువజన సంఘం సభ్యులు ఊటుకూరి విష్ణువర్ధన్, పెండ్లి విష్ణువర్ధన్, ఇంతల పవన్, అభిషేక్, విష్ణువికాస్ తదితరులు పాల్గొన్నారు.






# రౌడీ షీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించండి

## సీపీ సన్‌ప్రీత్ సింగ్

## చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే అణిచివేత తప్పదు

## – కిట్స్‌లో నేర సమీక్షా సమావేశం

## రాత్రి బెల్ట్ షాపులు మూయించాలి, రోడ్లపై బర్త్‌డే పార్టీలు చేస్తే కేసులు – అధికారులకు సీపీ ఆదేశం

వాస్తవం : వరంగల్

చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడుతూ.. సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించే రౌడీ షీటర్ల పట్ల అణిచివేత ధోరణితో ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. నెలవారీ నేర సమీక్షా సమావేశంలో భాగంగా కిట్స్ కళాశాలలో శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో సీపీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించే రౌడీ షీటర్ల కౌన్సెలింగ్‌లో వంద శాతం రౌడీ షీటర్లు అందరూ హాజరు కావాలని, ప్రతి నెల ఒకమారు స్టేషన్ అధికారులు వ్యక్తిగతంగా రౌడీ షీటర్ల ఇండ్లను సందర్శించి వారిని తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. తనిఖీ సమయాల్లో లేని





రౌడీ షీటర్ల కదలికలపై వివరాలను సేకరించాలని సూచించారు. నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రాత్రి సమయాల్లో బెల్ట్ షాపులను మూయించాలని, అలా చేయకుంటే వారిపై కేసులు నమోదు చేయడం లేదా బైండోవర్ చేయాలని ఆదేశించారు. నిర్ణీత సమయాల్లో షాపులను మూయించాల్సిన బాధ్యత సంబంధిత స్టేషన్ అధికారిపై ఉందని తేల్చిచెప్పారు. రాత్రి సమయాల్లో రద్దీ ఉండే ప్రాంతాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని, ఇకపై రాత్రి సమయాల్లో ఎవరైనా రోడ్లపై జన్మదిన వేడుకలు జరుపుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీ హెచ్చరించారు. చోరీల కట్టడికై ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇండ్లతోపాటు ఇతర వ్యాపార సంస్థల్లో పనులు చేసే వారి వివరాలు, హాస్టళ్ల నిర్వహణకు సంబంధించిన వివరాలు సైతం స్థానిక పోలీసులు సేకరించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి తప్పనిసరిగా ఉదయం 9 గంటల నుండి ప్రజలకు అందుబాటులో ఉండాలని, నేరస్థుల అరెస్టు విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాల చోరీ అయితే వెంటనే కేసు నమోదు చేయాలని, “మీ ఉద్యోగానికి మీరు న్యాయం చేస్తే ప్రజలకు న్యాయం చేసినట్లే” అని సీపీ పేర్కొన్నారు. అనంతరం పెండింగ్ కేసులు, నేరస్తుల అరెస్టు, కేసుల్లో కొనసాగుతున్న దర్యాప్తు తీరుతెన్నులు, నేర నియంత్రణకై తీసుకుంటున్న చర్యలు, ట్రాఫిక్ సమస్యల పరిష్కార చర్యలపై సీపీ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డీసీపీలు అకింత్ కుమార్, దార కవిత, రాజమహేంద్ర నాయక్, అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావు, బాలస్వామి, సురేష్ కుమార్‌తో పాటు ఏసీపీలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.